# కొత్తరచయితలు

ఈ వారం బహుమతి పొందిన కథ



## తన స్వార్థమే తన శత్రువు

సాయంత్రం ఐదు గంటలు కావడంతో పిల్లలిద్దరికీ నీళ్ళుపోసి ట్యూషన్‌కి పంపించాను. ఇంకాసేపట్లో ఆయన ఆఫీసు నుంచి రావచ్చు. ఆయన కెదురుగా పిల్లలు కనిపిస్తే చాలు వాళ్ళని విష పురుగుల్లా చూస్తారు. ఆడపిల్లలుగా పుట్టడమే వాళ్ళు చేసుకున్న పాపమేమో. ఉదయం ఆయన అన్న మాటలే చెవుల్లో జోరీగల్లా రొద పెడుతున్నాయి. "చూడు శాంతి! నీకు సాయంత్రం వరకు టైమిస్తున్నా, నిర్ణయం నీకే వదిలేస్తున్నాను". "అంటే, మీరు మరో పెళ్ళి చేసుకుంటారా?" మాటిగా అడిగింది. "తప్పదు శాంతి! ఇద్దరాడపిల్లలకు పెళ్ళి చేయాలంటే వాళ్ళు ఎదిగే సరికి చెరొక లక్ష కావాలి. కాబట్టి మరో పెళ్ళి చేసుకొంటే, ఒక్క కొడుకు పుడితే చాలు ఇద్దరి పెళ్ళిళ్ళు చేయవచ్చు. ఇంకొకడు పుడితే మనకే ప్లస్, అంటే మరొక రెండు లక్షలు మనకే వస్తాయి", అదో వ్యాపారంలా చెప్పాడు శాంతి భర్త కుమార్. "ఇంతకీ మీ ఉద్దేశ్యం ఏమిటి?" "ఎలాగూ మీ చెల్లి రేఖకు పెళ్ళి కాలేదుగా మీ నాన్న కట్నం ఇచ్చి ఎలాగూ పెళ్ళి చేయలేడు. బయట అమ్మాయి అయితే ఆమెకు నీకు పొత్తు కుదరదేమో. అందుచేత మీ చెల్లిని చేసుకొంటానని మీ నాన్నకు లెటర్ వ్రాయి. ఏ విషయం సాయంత్రం వరకు ఆలోచించుకో. మీ నాన్న ఒప్పుకోనక పోయినా బయట సంబంధం చేసుకోవడం ఖాయం" అని చెప్పి ఆఫీసుకు వెళ్ళిపోయాడు కుమార్.

అగ్నిసాక్షిగా తాళికట్టిన భార్యనొదలి మరో స్త్రీ మెడలో తాళి కడతాడా, ఈయన ఏంచేసినా కోర్టుకు వెళ్ళలేదని, ఏం చేసినా పడివుంటుందని ఆయన ఉద్దేశ్యం. అంతకన్నా ఎక్కువగా ఆలోచించ లేకపోయింది శాంతి. "ఏ విషయం ఆలోచించుకున్నావా?" స్కూటర్ వరండాలో పెట్టి లోపలి కొస్తూ అడిగాడు కుమార్. "రేపే మా వాళ్ళకు లెటర్ వ్రాస్తాను" అని చెప్పి కాఫీ తేవడానికి వంట గదిలోకి వెళ్ళింది శాంతి.

ఒక ప్రక్కన కట్నం ఇచ్చి బయట సంబంధం చేయలేని పరిస్థితి మరొక ప్రక్క కూతురి కాపురం. ఏమీ చేయలేని పరిస్థితులు. ఈ సమస్య లన్నింటికి పరిష్కారం, శాంతి చెల్లి రేఖ, కుమార్ రెండో భార్య అయ్యింది.

ఎంత చెల్లెలైనా మాత్రం తన భర్తను, చెల్లి రేఖను భార్యభర్తలుగా చూడలేకపోయింది శాంతి. ఈ సమస్యకు పరిష్కారం మరునాటి రోజు ఫ్యాన్‌కు వ్రేలాడుతూ కనిపించింది శాంతి. కాల గర్భంలో ఒక సంవత్సరం కలిసిపోయింది. రేఖ గర్భవతి కావడంతో కుమార్ సంతోషానికి హద్దుల్లేకుండా పోయింది. రేఖను హాస్పటల్‌లో జాయిన్ చేశాడు కుమార్. 'ఏ నిముషంలో ఏ వార్త వినవలసివస్తుందో?' కుమార్ మనస్సు వాచీతో పరుగెడుతోంది.

రూమ్‌లో నుంచి నర్స్ బయటకు రాగానే, "సిస్టర్ ఆడపిల్లా? మగపిల్లాడా?" అదేదో శ్రీలంక సమస్యలాగా ఆతృతగా అడిగాడు కుమార్. "పండంటి ఆడపిల్లసార్" అని చెప్పి అక్కడ నుంచి తుర్రుమంది నర్స్. ఆ...ఆ...డ...పి...ల్లా ఎలక్షన్లో పోటీచేసి డిపాజిట్ కోల్పోయిన రాజకీయ నాయకుడిలా ప్రక్కనే ఉన్న బెంచీలో కూలబడ్డాడు కుమార్. కుమార్ పెళ్ళిళ్ళు చేయవలసిన ఆడపిల్లల సంఖ్య మూడుకు పెరిగింది.

చల్లా మధుసూధనరావు

వారం వారం కొత్త రచయిత శీర్షికలో ఓ ఉత్తమ కథకు రూ.116 బహుమతిగా అందజేస్తాం.

## ఫలించని ఆదా ప్రయత్నం

మేము ఉండేది పల్లెటూరు. మావూర్లో హైస్కూల్ లేనందున నేను మా పిన్ని గారింట్లో ఉండి చదువుకున్నేవాణ్ణి.
మా పిన్ని ఆదా పరురాలు. ప్రతి వస్తువును ఆదా

## లోపం

'ఒరేయ్ సుబ్బీ' ఎందుకురా వాళ్ళేదో అన్నారని బాధపడిపోతావ్ మన ఇంటా వంటా లేదురా గొడ్రాలితనం. మీ అన్నలందరకూ పిల్లలున్నారు, అక్కలిద్దరకూ పిల్లలున్నారు. అందుచేత లోపం మన వంశంలోనే లేదురా. నీలోనూ లేదు. లోపం అంతా ఆ ముదనష్టపు దానిలోనే. అందుకే నా మాట విని దాన్ని ఏలాగోలా వదిలించుకుని మరో మంచి పిల్లను చేస్కోరాదు. నీకు పిల్లలు పుడ్తారు. నీకు నాకూ ఈ అవమానాలు తప్పుతాయి చెవిలో జోరీగలా వీలుచిక్కినప్పుడల్లా సుబ్బారావుకు బోధించేస్తుంది ఆ మహాతల్లి.
"ఏనయ్యా సుబ్బారావు! ఎందుకీ అవమానాలు

## అనుమానం

రామారావు, రమాదేవిలది పెద్దలు కుదిర్చిన వివాహమే అయినప్పటికీ వారు తమది జన్మజన్మల బంధమని ఒకరి కోసమే ఒకరు పుట్టామని తమలో తామే చెప్పుకుంటుంటారు. అందమైన భార్య దొరికినందుకు రామారావు ఆనందించని రోజులేదు. పెళ్లయిన ఏడాది తిరిగే సరికే రమాదేవి ఓ పండంటి ఆడపిల్లను ప్రసవించి స్త్రీ జన్మను సార్థకం చేసుకుంది. బారసాల కొచ్చిన ప్రతి ఆడపడుచూ పాప అంతా నీ పోలికే! నువ్వూ చిన్నప్పుడు ఇలానే ఉండేదానివి అని భార్యతో అంటుంటే రామారావుకు ఓ డౌట్ వచ్చింది. ఇంతకీ పాపాయి తన పోలికా! రమ పోలికా? ఏదీ తేల్చుకోలేక పోతున్నాడు. పాపాయిని చూస్తుంటే అతని మొహం ఉడికిపోతోంది. కారణం బండ ముక్కు, దొండ పెదాలు, మిలమిల్లాడే నలువు, తనకుగాని తన భార్యకుగాని ఈ పోలిక లేనేలేదు. చివరకు రంగు కూడా. తను ఎరుపు, తన భార్య అంత ఎరుపు కాకపోయినా చామన ఛాయ. మరి పుట్టిన బిడ్డ... ఒకవేళ రమ

